# 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

- ఇప్పటివరకు లొంగిపోయిన 94 మంది
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పి రోహిత్ రాజు

**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** చత్తిస్గడ్ రాష్ట్రం బీజపూర్ జిల్లాకు చెందిన 14 మంది మావోయిస్టులు సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎదుట లొంగిపోయారు. హేమచంద్రాపురం పోలీస్ హెడ్ క్వార్టర్ లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సామావేశం లో ఎస్పీ రోహిత్ రాజు వివరాలు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు చేపడుతున్న ఆపరేషన్ చేయూత ద్వారా లొంగిపోయిన వారికీ తెలంగాణ ప్రభుత్వం కలిస్తున్న సౌకర్యాలు, పునరావాసం గురించి తెలుసుకుని మావోయిస్టులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై, ప్రభుత్వం కల్పించే పధకాలతో లబ్ది పొందాలని, మావోయిస్ట్ పార్టీ ఆదివాసీల్లో ఆదరణ నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, బలవంతపు వసూళ్ల లక్ష్యంగా పనిచేస్తూ ఏజెన్సీ న ప్రాంత అభివృద్ధిని అడ్డంకులు కల్పిస్తూ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమ మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గ్రహించి వీళ్ళు లొంగిపోయారని ఎస్పీ చెప్పారు. పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని లేక స్వయంగా ఉన్నతాధికారుల వద్ద గానీ సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని కాల



ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఎస్పీ వివరించారు. జిల్లాతో భౌగొళిక సంబంధాలు, ఇతర మార్కెట్, వైద్య అవసరాలకు సరిహద్దు జిల్లాల మావోయిస్టులు జిల్లా పై ఆధారపడతారని అందుకే జిల్లాకు వచ్చి లొంగిపోతున్నారని తెలిపారు. వారి రక్షణ బాధ్యత చట్టిస్గడ్ రాష్ట్రం లోని ఆయా ఎస్పీలు, తాము సంయుక్తంగా చూస్తామన్నారు. మడివి భీమా,సోడి ఉంగా, మడివి అడుమ, కుంజాం కోసా, కోవాసి నంద, మడివి బీమా,మడివి మాసా, కుంజాం లక్మా,పెట్టి లక్కీ, మడవి చుక్కయ్య, వెట్టికోసా, మడవిభీమా, సోడి రాధికా, పాల్, కుప్రామ్ కాజల్ ఇప్పటివరకు జిల్లాలో 94 మంది లొంగిపోయినట్లు తెలిపారు. వారిలో ఏరియా, రాష్ట్రం, జిల్లా కమిటీ సభ్యులు ఉన్నట్లు తెలిపారు

# హైకోర్టు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా జెట్టి సల్మాన్ రాజ్


**భద్రాచలం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది జెట్టి సల్మాన్ రాజ్ ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టుకు అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజిపి) గా నియమించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. ఈ మేరకు ప్రభుత్వం ఉత్వర్వులు జారి చేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు నా యొక్క నియమానికీ సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, తుమ్మల నాగేశ్వరావు కి, మహాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్ కి, భద్రాచలం ఎమ్ ఎల్ ఏ తెల్లం వెంకట్రావు కి కృతజ్ఞతలు తెలియజేసారు. అధేవిధంగా తనకి ఇటువంటి గుర్తింపు రావడానికి మొదటినుంచి తన వెన్నంటే ఉంటు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అంధించిన తన మిత్రుడు, టి పి సి సి రాష్ట్ర కమిటీ సభ్యుడు బుడగం శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదినుంచి అంధరితో స్నేహపూర్వకంగా మెలుగుతు, సామాన్యుడికి కూడా న్యాయం అందేలా కృషి చేస్తు ధనార్జనకు విలువ ఇవ్వక, ప్రతి పేదవాడికి సమానమైన చట్టపరమైన సహాయ సహకారులు అంధిస్తు సౌమ్యుడిగా మన్ననలను పొంది భద్రాచలం కోర్టు లో విధులు నిర్వహిస్తు ఉన్నత



స్థానానికి చేరుకున్న తన మిత్రుడు జెట్టి సల్మాన్ ఈరోజు తెలంగాణ హైకోర్టు లో ప్రభుత్వ అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ ( ఏజీపీ )గా నియమితులవ్వడం అభినందిచదగ్గ పరిణామంగా హర్షం వ్యక్తమ్ చేస్తు ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బుడగం శ్రీనివాస్

# టేకులపల్లిలో గంజాయి పట్టివేత

**టేకులపల్లి మార్చి 3 నవభూమి ప్రతినిధి:** సోమవారం సాయంత్రం సీలేరు నుండి హైదరాబాద్ కి పల్సర్ వాహనంలో 800 గ్రాముల గంజాయిని తరలిస్తున్న హైదరాబాద్ కి చెందిన ఇద్దరు యువకులను వాహన తనిఖీలో పట్టుకొని గంజాయి, పల్సర్ వాహనాన్ని సీజ్ చేసి, స్టేషన్ కి తరలించి, కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్ఐ పోగుల సురేష్ పేర్కొన్నారు. పట్టుబడిన యువకులకి గంజాయి తాగే అలవాటు, అధిక ధరలకు అమ్ముదామని తరలిస్తుండగా వెంకటీయతండా స్టేజి వద్ద వాహన తనిఖీ చేస్తున్న పోలీస్ సిబ్బందిని చూసి పరార్ అయ్యేందుకు ప్రయత్నించిగా అనుమానంతో ఆపి ప్రశ్నించగా విషయం వెలుగులోకి వచ్చింది

నవభూమి

జిల్లా అనుబంధం

04 మార్చి ,2025 మంగళవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


# దుమ్ముగూడెం ఆనకట్టను సందర్శించిన మంత్రి తుమ్మల

- మారెల్లపాడు లిఫ్టు ద్వారా ఖరీఫ్ సీజన్‌కు సాగునీరందిస్తాం
- మంత్రి వెంట ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు
- జార ఆదినారాయణ



**మణుగూరు మార్చి 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలోని కుమ్మరిగూడెం గోదావరి పై ఉన్న ఆనకట్టు మరియు బీజీ కొత్తూరు పంప్ హౌస్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారా ఆదినారాయణ సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని వ్యాఖ్యానించారు. రైల్వే,



నీటి వనరుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేస్తోందని, దక్షిణ భారత రాష్ట్రాల హక్కులను పరిరక్షించేందుకు అన్ని రాజకీయ పార్టీలు ఒక్కటై నిలవాలని పిలుపునిచ్చారు. ప్రత్యేకంగా, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు వివిధ పార్టీలకు చెందిన రాజ్యసభ, లోక్సభ సభ్యులు ఒకే వేదికపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ద్వారా విడుదల చేసిన నీరు ఈరోజు సాయంత్రం నాటికి వైరా రిజర్వాయర్‌ను చేరుకుంటుందని మంత్రి తెలిపారు ముఖ్యంగా, పినపాక నియోజకవర్గంలోని అశ్వాపురం, మణుగూరు, పినపాక, బూర్గంపాడు మండలాలకు మారెల్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఖరీఫ్ సీజన్ నాటికి సాగునీరు అందుబాటులోకి వస్తుందని అన్నారు. తదనంతరం, బాహుబలి మోటార్ ద్వారా విడుదల అవుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించిన తుమ్మల నాగేశ్వరరావు ప్రాజెక్ట్ పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం, మణుగూరు, బూర్గంపాడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఓరుగంటి బిక్షమయ్య పిరినకి నవీన్ దుర్గంపూడి కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు, సీతారామ ప్రాజెక్టు ఎస్ ఈ శ్రీనివాసరెడ్డి, డిఇ ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు






# కెఎస్ రామారావుని సన్మానించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** ఖమ్మం నయా బజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తూ ఫిబ్రవరి 28న ఉద్యోగ విరమణ పొందిన కెఎస్ రామారావు ని రాష్ట్ర వ్యవసాయ, కోపరేటివ్, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలలెక్చరర్ల సంఘానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా, ప్రిన్సిపాల్స్ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన రామారావు ఇంటర్ విద్య బలోపేతానికి విశేషంగా కృషి చేశారు. ఉద్యోగ విధుల్లో మంచి పేరున్న రామారావు ఖమ్మంలో ఎందరికో సుపరిచితులు. ఒక మంచి ప్రిన్సిపాల్‌ని, మరో నిజాయితీ పరుడైన మంచి సీనియర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సన్మానించారని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ సన్మానం సందర్భంగా ప్రిన్సిపాల్స్ సంఘం ప్రస్తుత రాష్ట్ర అధ్యక్షులు, ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ కూడా ఉన్నారు

# టీపిసిసి లీగల్ సెల్ కన్వీనర్‌గా యాస యుగంధర్



**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** టీ పి సి సి లీగల్ సెల్ కన్వీనర్‌గా యువ న్యాయవాది యాస యుగంధర్ ను నియమిస్తు రాష్ట్ర లీగల్ సెల్ కమిటీ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. యుగంధర్ నియామకంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ లీగల్ చైర్మన్ వెల్లంకి వెంకటేశ్వరరావు న్యాయవాదులు మహమ్మద్ సాధిక్ పాషా,తోట మల్లేశ్వరరావు, ఎర్రపాటి కృష్ణ, గడిపల్లి మహేష్, వేల్పుల సుధాకర్, మారపాక రమేష్, లక్కినేని సత్యనారాయణ, పిట్టల రామారావు, మేకల దేవేంద్ర, ఉప్పుశెట్టి సునీల్ కుమార్, డి.సమంత్, ఎస్.కె. అంకుష్ పాష, వడ్లకొండ హరి ప్రసాద్, మెండు రాజమల్లు, దూడ%శీ% మురళీకృష్ణ, తదితరులు అభినందనలు తెలిపారు.

# విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 3:** ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటగిరి ఇందిరమ్మకాలనీలో సోమవారం చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటగిరి ఇందిరమ్మ కాలనీ-2కి చెందిన బండారి వెంకటేశ్వర్లు (54) ఇంట్లో ఎవరూ లేని సమయంలో స్నానానికి నీళ్లు వేడిచేసుకునేందుకు వాటర్ హీటర్ ఆన్ చేయగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనపై మృతుని కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ రాజు తెలిపారు.

# పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ

- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం






**పాల్వంచ మార్చి 3 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. సోమవారం మండల పరిధి లోని కేశ్వాపురం లో సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని అన్నారు. సిపిఐ ది వందేళ్ల చరిత్ర అని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రం లో మనగలుగు తామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. పాల్వంచ మండలంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సిపిఐ శాఖ నాయకుల అంగోత్ కృష్ణ, వీరన్న, దారవత్ శ్రీనివాసరావు, అంగోత్ రంగా, శీను, మాలోత్ పద్మ అంగోత్ రంగమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 11మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖ కార్యదర్శిగా అంగోత్ శ్రీనివాసరావు సహాయ కార్యదర్శిగా తేజావత్ సుధాకర్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యసాధన

- సిఐ కిరణ్ కుమార్





**సత్తుపల్లి, నవభూమి, మార్చ్ 3 :** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన లక్ష్యసాధన ఉన్నత శిఖరాలను చేరుకునేందుకు దోహదపడుతుందని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ టి కిరణ్ కుమార్ అన్నారు. సోమవారం లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో త్రివేణి పాఠశాల పదవ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలతోనే కాకుండా క్రమశిక్షణ, మంచి నడవడికతో ఎదగాలని ఆకాంక్షించారు. చదువుకు సమాంతరంగా, క్రీడలు, ఆసక్తి, నైపుణ్యం గల రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాల న్నారు. విద్య సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ ఒత్తిడితో కూడిన విద్యతో పిల్లలు రాణించలేరన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివేలా తమ పాఠశాల విద్యా విధానాన్ని రూపొందించినట్లు తెలిపారు. నేటి తరం విద్యార్థులకు అవసరమయ్యే అన్ని రంగాల పట్ల అవగాహన కలిగిస్తున్నామన్నారు. గౌరవ అతిథిగా హాజరైన సింగరేణి పిఓ ప్రహ్లాద్ మాట్లాడుతూ ఉన్నత విలువలతో, గొప్ప ఆశయంతో త్రివేణి పాఠశాల ప్రారంభమైందన్నారు. విద్యార్థుల ఆసక్తిని గ్రహించి విద్యా బోధన చేస్తున్నారన్నార న్నారు. తన పిల్లలు కూడా ఈ పాఠశాలలోనే చదివి విదేశాలలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. 100 శాతం ఉతీర్ణత తో పాటు 10/10 జిపిఏ సాధించడంలో పాఠశాల యాజమాన్యం చేపడుతున్న ప్రణాళిక ను ప్రిన్సిపల్ సరిత, ఇంఛార్జి వంశీ లు తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ మురళి కృష్ణ, పాల ప్రసాద్, శ్రీ పద్మ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- మేస్త్రీలదే కీలక పాత్ర
- మేస్త్రీలకు శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఇందులో మేస్త్రీలదే కీలక పాత్రని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సోమవారం నేషనల్ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ( న్యాక్ ) ఆధ్వర్యంలో ప్రగతి మైదానం లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత, గట్టితనం ఉండేలా, వ్యయాన్ని తగ్గించేలా, ఇంటి నిర్మాణ సామగ్రి వృథా కాకుండా సద్వినియోగం చేసుకోవడం వంటి అంశాలపై మేస్త్రీలకు శిక్షణ ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఇంటిని 400 చదరపు అడుగుల లోపు నిర్మించాలన్నారు.ప్రభుత్వం అందజేసే %ఖుఎఅఎబ%లక్షలతో క్వాలిటీతో ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పథకం లో నాలుగు దశల్లో నిధులు మంజూరు చేస్తారని వివరించారు. మొదటి విడతగా బేస్మెంట్ పూర్తి అయిన తర్వాత రూ.లక్ష , రెండవ విడతగా గోడల నిర్మాణం పూర్తి అయిన తర్వాత రూ 1.25 లక్షలు , మూడవ విడత స్లాబ్ పూర్తయిన తర్వాత 1.75లక్షలు, నాల్గవ విడతగా ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత లక్ష రూపాయలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఆరు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా మేస్త్రీలకు టీ షర్ట్ లు, హెల్మెట్, బ్యాగు పంపిణీ చేశారు. శిక్షణ కార్యక్రమంలో 30 మంది మేస్త్రీల కు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, మెప్మా పి డి రాజేష్, న్యాక్ అధికారిని హెప్సిబా, ఇన్స్పెక్టర్ కరుణాకర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**టేకులపల్లి మార్చి 3 నవభూమి ప్రతినిధి:** అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం టేకులపల్లి తహసిల్దార్ నాగభవానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నాయిని రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 23, 24 తారీఖుల్లో అకాల వర్షంతో చేతికొచ్చిన మొక్కజొన్న కింద పడిపోవటం, ఆరబోసిన మిర్చి తడిసి ముద్దయి పోవటం, ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వాటిని అంచనా వేసి, మొక్కజొన్న ఎకరాకు 30 వేల రూపాయలు, మిర్చి ఎకరాకు లక్ష రూపాయలు, ఇతర పంటలకు ఎకరాకు 20వేల రూపాయలు ఇవ్వాలని. రైతుల పంటలు తడిసిపోకుండా టార్పాలిన్ ఉచితంగా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు జరుపుల సుందర్, మండల నాయకులు ఏనుటి నాగయ్య, పంతులు, లింగ, సీతారాములు, కుక్క ముడి ప్రసాద్, గుగులోతు మదర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలసిన యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల నరేష్ బాబు





**అన్నపురెడ్డిపల్లి మార్చి3 నవభూమి:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టిన సీతరామ ప్రాజెక్ట్ కెనాల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, అశ్వారావుపేట నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే ఆదినారాయణ తో కలసి సోమవారం నాడు పూసుగూడెం, కమలాపురం పంప్ హౌస్ ప్రారంభించారు. రైతులు నీళ్లు లేక అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని, వ్యవసాయ భూములు, పంట పొలాలు ఎండిపో తున్నాయని త్వరగా సీతరామ ప్రాజెక్ట్ కాలువ ద్వారా నీళ్లు అందిస్తామని రైతులు ఎవ్వరు ఆందోళన చెందోదని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల నరేష్ బాబు మండలంలో పలువురు రైతులు ఋణ మాఫీ అర్హత ఉండి కూడా ఋణ మాఫీ రాలేదు అని వారందరికీ ఋణ మాఫీ అయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ యువజన సంఘం అధ్యక్షుడు గుంపుల రవితేజ, అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన లేళ్ళ భరత్, బోయినపల్లి అరవింద్ కుమార్, బోయినపల్లి అనిష్ కుమార్, బీరపోగు కొండలు, నియోజకవర్గ మరియు పలువురు మండల కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# యువత ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలి

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
- వరంగల్ క్రాస్ రోడ్డులో అట్టహాసంగా ఏఐవైఎఫ్ సమావేశం
- ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 3:** సమాజంలో చోటు చేసుకుంటున్న అసమానతలపై యువత ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో అక్కడి సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ అఖిలభారత యువజన సమైక్య శాఖ సమావేశాన్ని దండి రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... భగత్ సింగ్, రాజ్ గురు సుక్ దేవ్ నిర్మించిన సంఘం అఖిలభారత యువజన సమాఖ్య అన్నారు. అటువంటి సంఘంలో యువత పనిచేయడం సమాజ భవిష్యత్తుకు బాటలు వేస్తుందన్నారు.



రేపటి దేశ భవిష్యత్తులో యువతరం పాత్రే కీలకం కానుందని, అందుకు సంఘటితం కావాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రజలకు రక్షణ కవచంగా యువత ఉండాల్సిన ఆవశ్యకత ఉందని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వాలు కనబరుస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువత పోరాటాలు చేయాలన్నారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న సిపిఐ పార్టీ శతవసంత వేడుకలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వరంగల్ క్రాస్ రోడ్ ఏఐవైఎఫ్ అఖిల భారత యువజన సమైక్య నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నుంచి అక్కినపల్లి దేవయ్య పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏవైఎఫ్ జాతీయ సమితి సభ్యులు సిద్ధినేని కర్ణ కుమార్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చెరుకుపల్లి భాస్కర్, ఐఎఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, సిపిఐ వరంగల్ క్రాస్ రోడ్ శాఖ కార్యదర్శి వెంపటి సురేందర్, గ్రామ నాయకులు వెన్నం భాస్కర్, అక్కినపల్లి కరుణాచారి, బియ్యాల రాజు వెంపటి రాము, పాలేరు నియోజకవర్గ ఏవైఎఫ్ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఘనపారపు ఉపేందర్, ఉసికల రవికుమార్, సంఘం సభ్యులు బుద్ధి రాధాకృష్ణ, మామిడాల కిరణ్, మిరియాల నరుణ్ తేజ్, రెబ్బగొండ్ల గోపి, అక్కినపల్లి దేవయ్య, అక్రమ్, సన్నీ, రోనక్, చింతల, ఉదయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ అమలు

**ఖమ్మం, క్రైం, నవభూమి, మార్చి 3:** కమిషనరేట్ పరిధిలో మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ఎన్ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 72 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్న సందర్భంగా మార్చి 05 నుంచి 25 వరకు ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు సెక్షన్ 163 యాక్ట్ అంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్



పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరిపోతు నాగయ్య మృతి

- రక్షణ కవచంలా నిలిచిన నేత నాగయ్య

**కారేపల్లి,నవభూమి,మార్చి3 :** సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కారేపల్లి మండలం చీమలపాడు కి చెందిన ఎరిపోతు నాగయ్య(62) సోమవారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. నాగయ్య మృతదేహాన్ని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్భంగా జరిగిన సంతాప సభలో నేతలు మాట్లాడుతూ పార్టీని, కార్యకర్తలపై శత్రువుల వివిధ రూపాలలో చేసిన దాడుల నుండి రక్షించటంతో ముందుడి రక్షణ కవచంలా నిలిచారన్నారు. హమాలీ యూనియన్ కట్టి ఎంతో మందికి ఉపాధిని చూపిన నికార్సైన నేత అని కొనియాడారు. ఎర్రజెండా సిద్ధాంతాన్ని కడవరకు నమ్మి, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారన్నారు. కామ్రేడ్ ఎరిపోతు నాగయ్యను కోల్పోవటంతో పార్టీతీరని లోటన్నారు. నివాళ్లు ఆర్పించిన వారిలో నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, వల్లబోయిన



కొండలరావు, ఎరిపోతు భద్రయ్య, మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, రాసబంటి పుల్లయ్య, కరపటి సీతారామయ్య, పోతురాజు చందర్రావు, పాటి రంగయ్య, భారత లక్ష్మి, బానోత్ కిషన్, రేమల్లె వీరస్వామి, రేమల్ల బాబు, రాచర్ల రణధీర్, సురభి నరేష్, షేరు లలితమ్మ, మాచర్ల రమేష్, షేరు వెంకటేశ్వర్లు, బానోతు మంగీలాల్, కొండం వెంకటేశ్వర్లు, ఎరిపోతు రాఘవులు, హనుమంతు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుని పరామర్శించిన దొండపాటి



**జూలూరుపాడు, మార్చి 03 (నవభూమి ప్రతినిధి)–** మండల పరిధిలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ ధర్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల నాగరాజు,మిరియాల కిరణ్,మైనారిటీ నాయకులు ఎస్కే మైబు,అభి తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ఆదేశాలతో, ప్రభుత్వ భూమిలో బోర్డు ఏర్పాటు



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 3 :**ఏదులాపురం రెవెన్యూ పరిధిలోని సర్వే నెం 87లో ప్రభుత్వ భూమిలో ఖమ్మం రూరల్ తహసీల్దార్ పి.రాంప్రసాద్ ఆదేశాల మేరకు సామవారం రెవెన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. టిఎన్ జి ఓ కాలనీ వెనుక, రెడ్డిపల్లి మెయిన్ రోడ్ కి పక్కనే ఉన్న విలువైన సీలింగ్ భూమిని 2004 సంవత్సరంలో అప్పటి తహసీల్దార్ తిరిగి స్వాధీనం చేసుకున్నారు. అయితే అట్టి ప్రభుత్వ భూమి మరలా ఆక్రమణలకు గురవుతున్న నేపద్యంలో తహసీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సిబ్బందితో కలిసి అట్టి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఈ భూమి ప్రభుత్వానికి సంబందించినదని హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేశారు. ఈ భూమి విస్తీర్ణం 5 ఎకరాలు. మార్కెట్ విలువ దాదాపు 10 కోట్ల రూపాయలు ఉంటుంది. కాగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్న విషయం తెలుసుకొని దానిని పరిరక్షించేందుకు చర్యలు చేపట్టడం పట్ల ప్రజలు తహసిల్దార్ ను అభినందిస్తున్నారు.

## మాజీ ఎంపీటీసీ మూడు వెంకటేశ్వర్లు మృతి



**టేకులపల్లి మార్చి 3 నవభూమి ప్రతినిధి:** టీడీపీ సీనియర్ నాయకులు, టేకులపల్లి మాజీ ఎంపీటీసీ మూడు వెంకటేశ్వర్లు (58) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతిచెందారు. మండలంలోని మూడ్ తండాలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, మూడ్ వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, మూడ్ వెంకటేశ్వర్లు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టిడిపి మండల నాయకులు జీ మోహన్ రావు, టిడిపి కండువా కప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోడ బాలు నాయక్, గుడిపుడి కృష్ణార్జునరావ్, మూడ్ సంజయ్, వివిధ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సింగరేణి - ఆర్‌వీయూఎన్ఎల్ ఆధ్వర్యంలో

# 3100 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లు

- 1500 మెగావాట్ల సోలార్, 1600 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల ఏర్పాటు
- రాజస్థాన్ విద్యుత్ సంస్థ తో కలిసి సంయుక్తంగా ఏర్పాటు చేసేందుకు చరిత్రాత్మక ఒప్పందం
- రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు
- చరిత్రాత్మక ఒప్పందం, సింగరేణి విస్తరణలో గొప్ప ముందడుగు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- పరస్పర సహకారంతో మరిన్ని ప్రాజెక్టులు: రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ
- వ్యయం, లాభాల్లో 74 శాతం సింగరేణి, 26 శాతం రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్‌కు వాటా
- ఇతర రాష్ట్రాల్లో భారీ ప్రాజెక్టు తో జాతీయ స్థాయి కంపెనీగా సింగరేణికి గుర్తింపు

**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో మరో గొప్ప వ్యాపార విస్తరణకు నాంది పడింది. ప్రభుత్వ చొరవతో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోని విద్యుత్ సంస్థతో కలిసి సంయుక్తంగా 3100 మెగావాట్ల సోలార్, థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ముందడుగు పడింది. సోమవారం రాజస్థాన్ లోని జైపూర్ లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాజస్థాన్ ఇంధన శాఖ మంత్రి హీరాలాల్ నగర్ సమక్షంలో సింగరేణి, రాజస్థాన్ విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ అధికారులు ఈ మేరకు కీలక ఒప్పందం చేసుకున్నారు.

ఈ ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టమని, త్వరలోనే ఇది కార్యాచరణలోకి వస్తోందని, సింగరేణి వ్యాపార విస్తరణ, సుస్థిర భవిష్యత్ కోసం ఇది ఎంతగానో దోహదం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అపార బొగ్గు నిల్వలతో థర్మల్ విద్యుత్కు నిలయంగా.. రాజస్థాన్ రాష్ట్రం సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా దేశంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నాయన్నారు. పురోగతి పంథాలో సాగుతున్న ఈ రెండు రాష్ట్రాలు తమ భౌగోళిక పరిస్థితులను అవకాశాలుగా మలచుకోవడానికి పరస్పర సహకారంతో ముందుకు రావడంతో దేశ ఇంధన రంగంలో విప్లవాత్మకమైన మార్పునకు శ్రీకారం చుట్టినట్లు అయిందన్నారు. తెలంగాణ – రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ అవసరాలు తీర్చడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందన్నారు. ఇరు సంస్థలు జాయింట్ వెంచర్ కంపెనీగా ఏర్పడి 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ను, 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేయనున్నాయని, పెరుగుతున్న దేశ విద్యుత్ అవసరాలకు ఈ ఒప్పందం ఎంతో దోహదపడనున్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా వినియోగదారులకు చవకైనా విద్యుత్ను అందించగలమన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజస్థాన్ రాష్ట్ర ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు తమ రాష్ట్ర విద్యుత్తు శాఖ కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో మాత్రమే ఇటువంటి ఒప్పందాలు చేసుకొందని, ఇప్పుడు దక్షిణాదిలో ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థగానే కాక థర్మల్, సోలార్ విద్యుత్ రంగాలలో అనుభవం ఉన్న సింగరేణితో ఒప్పందం కుదరడం తమకెంతో సంతోషంగా ఉందన్నారు. సింగరేణికి గల అనుభవం రీత్యా ఒప్పందంలో ప్రతిపాదించిన ప్రాజెక్టులతో పాటు రానున్న కాలంలో మరిన్ని కొత్త ప్రాజెక్టులు కూడా సింగరేణితో కలిసి పని చేయడానికి తమ రాష్ట్ర విద్యుత్ శాఖ సానుకూలంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాజస్థాన్ రాష్ట్ర ఇంధన శాఖ అడిషన్ చీఫ్ సెక్రటరీ అలోక్, తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ శ్రీకృష్ణ భాస్కర్, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, సింగరేణి డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

ఒప్పంద వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

ఈ ఒప్పందం ప్రకారం 1,600 మెగావాట్ల (2%ఇ%800మె.వా) థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుతోపాటు 1,500 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. మొత్తం పెట్టుబడిలో సింగరేణి సంస్థ 74 శాతం వాటాను, రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 26 శాతం వాటాను చెల్లించనున్నాయి. రాజస్థాన్ ప్రభుత్వం తన వాటా కింద చెల్లించాల్సిన 26 శాతం ధనాన్ని సోలార్, మరియు థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు అవసరమైన స్థలాలు, మౌలిక సదుపాయాల రూపంలో కాగా, సింగరేణి తన వాటాగా అంగీకరించిన 74 శాతాన్ని ధన రూపంలో చెల్లించనుంది. ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని అన్ని రకాల అనుమతులతో సింగరేణికి ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్పగించనున్నది. ఈ ప్లాంట్ల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు కొనుగోలుకు సంబంధించి డిస్కములతో ఒప్పందాలు (పీపీఏ) తదితర అంశాలను రాజస్థాన్ ప్రభుత్వ విద్యుత్ శాఖ వారు చేపట్టనున్నారు. పరస్పర అవగాహనతో లాభదాయకంగా ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తారు. ఒక్కసారిగా మారిపోనున్న సింగరేణి ముఖచిత్రం

సింగరేణి సంస్థ ఇప్పటివరకు కేవలం తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై తన బొగ్గు ఉత్పత్తి మరియు థర్మల్, సోలార్ రంగాలలో అడుగు పెట్టి విద్యుత్ ను ఉత్పత్తి చేస్తోంది. ప్రస్తుతం 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఏర్పాటు చేయగా అదే ప్రదేశంలో మరో 800 మెగా వాట్ల థర్మల్ ప్లాంట్ ఏర్పాటు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. అలాగే ప్రస్తుతం 245.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న సింగరేణి సంస్థ 2026 నాటికి 450 మెగావాట్లకు పైగా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి బొగ్గు సంస్థల్లో నెట్ జీరో కంపెనీగా నిలవాలని ప్రణాళికా బద్ధంగా ముందుకుపోతుంది. వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ వద్ద ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్రాజెక్టును చేపట్టింది. ఇది మరో 30 రోజుల్లో బొగ్గు ఉత్పత్తిని ప్రారంభించనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఇదే ప్రాంతంలో 1,600 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించి ఆ రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కొనసాగిస్తుంది. ఇదిలా ఉండగా ఈరోజు రాజస్థాన్ ప్రభుత్వంతో చేసుకుంటున్న 3,100 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదక ప్రాజెక్టుల ఒప్పందం ఒక చరిత్రాత్మక ఘట్టంగా నిలవనుంది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి ప్రత్యేక చొరవతో, సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఈ ఒప్పందం కోసం గత ఏడాదికాలంగా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆయన రాజస్థాన్ రాష్ట్రాన్ని సందర్శించి సోలార్ ప్లాంట్లకు అనువైన ప్రదేశాలను అన్వేషించి రావడం జరిగింది. సింగరేణి సంస్థకు పటిష్టమైన ఆర్థిక పునాది మరియు భవిష్యత్తును కల్పించడం కోసం ఈ ఒప్పందం కీలకంగా మారనుంది.





# అటవీ అభివృద్ధి శాఖ చైర్మన్ పోదెంకు అభినందనలు తెలిపిన 327 యూనియన్ నాయకులు



**భద్రాచలం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యను తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సోమవారం ఐ ఎన్ టి యు సి అనుబంధమైన 327 యూనియన్ నాయకులు ఉద్యోగుల సమస్యలపై, విద్యుత్ సమస్యలపై ఆయనతో చర్చించారు. అలాగే 327 యూనియన్ స్టేట్ సెక్రటరీ జనరల్ ఇనగాల శ్రీధర్ వీరయ్య తో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఆయన ఉద్యోగులకు ఈ సమస్యలున్నా తన దృష్టికి తీసుకు రావాలని, మీ వెంటే నేనుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 327 యూనియన్ జిల్లా నాయకులు, భద్రాచలం డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ పిహెచ్‌సి తనిఖీ



**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** సుజాత నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ నాయక్ సోమవారం సందర్శించి రికార్డులను పరిశీలించి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని ఆదేశించారు.

# తునికాకు టెండర్లు ఖరారు చేయాలి

**గార్ల, నవభూమి, మార్చి 3:** రాష్ట్ర ప్రభుత్వం తునికాకు టెండర్లు ఖరారు చేసి రోలింగ్ పనులు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి జి. సక్రు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గార్ల తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సక్రు మాట్లాడుతూ తునికాకు ఆదివాసీ ప్రజలకు వేసవిలో ఉపాధి కల్పిస్తుందని, ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో టెండర్లు ఖరారు చేసి 50 తునికాకు కట్టకు 6 రూపాయలు, కల్లాల మీద జరిగే అన్ని రకాల పనులకు గతంలో కంటే 30 శాతం ఇవ్వాలని ఆయన కోరారు. పెండింగ్ లో ఉన్న బోనస్ చెల్లించాలని, ఆకు సేకరణ సమయం లో ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని సక్రు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వీరభద్రం, మనోహర్, రవి, గణేష్, శంకర్, సీతారాం, మాన్య, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని ఆందోళన

- అఖిల పక్షం ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమంలో
- బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంద్రావతి అధికార ప్రతినిధి గిరిబాబు







**జూలురుపాడు, మార్చి 03 (నవభూమి ప్రతినిధి)-** మిర్చి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్, సిపిఐ,సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట అఖిలపక్ష రైతు సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఈ కార్య క్రమంలో వైరా నియోజక వర్గ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నేతలు మాజీ శాసన సభ్యురాలు బాణోత్ చంద్రావతి, భద్రాద్రి జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి మిరప సాగు చేసిన రైతాంగ సరియైన దిగుబడి లేక గిట్టు బాటు ధర లేక కుదేలై కోలుకొని స్థితిలో కొట్టుమిట్టాడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిర్చి క్వింటాలుకు 25 వేల రూపాయలు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలంటూ నినాదాలు చేశారు. రైతుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండి పడ్డారు. కలెక్టరేట్ వరకు జరిగిన భారీ ర్యాలీ లో పాల్గొన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కరించకుంటే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# పోలీసులకు దీటుగా ఎక్సైజ్ శాఖ పని చేయాలి

- ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి
- ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి డైరెక్టర్ చేతుల మీదుగా క్యాష్ అవార్డులు





**హైదరాబాద్ / కొత్తగూడెం, మార్చి 3,నవభూమి ప్రతినిధి:** ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు పోలీసులకు దీటుగా పని చేసి మంచి పేరు తీసుక రావాలని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ విబికమలాసన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం, కొత్తగూడెం, పెద్దపల్లి, కాగజ్‌నగర్, నిర్మల్ ప్రాంతాలకు చెందిన 86 మందికి ఎక్సైజ్ అధికారుల నుంచి కానిస్టేబుల్ వరకు డ్కెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి చేతుల మీదుగా క్యాష్ అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం సోమవారం ఎక్సైజ్‌శాఖ (అబ్కారీ భవన్) సమావేశ మందిరంలో జరిగింది. తెలంగాణలో ఎక్సైజ్‌శాఖ పట్టుకుంటున్న గంజాయిలో 90 శాతం గంజాయిని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో పట్టుకోవడం అనందంగా ఉందన్నారు. ఏఓబీ నుంచి వస్తున్న గంజాయిని పట్టుకోవడంతో పాటు ఇతర మార్గాల్లో కూడ గంజాయి తరలివెలుతున్న మార్గాలను కనిపెట్టాలన్నారు. ఏపీ, ఒరిస్సాల్లో పండుతున్న గంజాయి దేశంలోని అన్ని ప్రాంతాలకు వెలుతుంద%-%ని అన్నారు. నేరస్థులకు శిక్షలు పడినపుడు నిందితులకు నేరం చేయాలంటే భయం వేస్తుందని అన్నారు. గంజాయిని పట్టుకున్నప్పుడు పంచనామా నుంచి కేసు ట్రయల్, శిక్షణలు పడేవిధాంగా చార్జ్‌షీట్స్ రాయాలని సూచించారు. ప్రస్తుతం ఎక్సైజ్ శాఖ పని తీరు బాగుందని, మరింతగా కృషి చేసి ప్రభుత్వం అదేశించిన రీతిలో గంజాయి, డ్రగ్స్‌ను లేకుండా చేయడానికి ప్రయత్నాలు చేయాలన్నారు. ఖమ్మం, కొత్తగూడంలో 72 మందికి, పెద్దపల్లి, సుల్తానాబాద్ నుంచి 8 మందికి, కాగజ్‌నగర్, నిర్మల్ నుంచి 3 ముగ్గురికి, అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా ఎక్సైజ్ సూపరిండెంట్ నంద్యాల అంజి రెడ్డి, సీఐలు మదుబాబు, గోపాల్ నగదు రివార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో డ్కెరెక్టర్‌తోపాటు జాయింట్ కమిషనర్ ఖురేషి, కరీంనగర్, ఖమ్మం డిప్యూటి కమిషనర్లు డేవిడ్ రవికాంత్, జనార్ధన్‌రెడ్డి అసిస్టేంట్ కమిషనర్లు ప్రణవీ, గణేష్‌లతోపాటు ఎక్సైజ్ సూపరిండెట్లు నంద్యాల అంజి రెడ్డి, పెద్దపల్లి, నిర్మల్ మహిపాల్, రజాక్, ఏఈఎస్‌లు తిరుపతి, కరమ్‌చంద్ పాల్గొన్నారు. ఏసి గణేష్, సీఐ రహిమున్నిషా బేగం, హెడ్ కానిస్టేబుల్ రహిమ్ లను డ్కెరెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.



## విద్యార్థుల యూనిఫార్మ్ కోసం సిఆర్పీలకు శిక్షణ



**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:**డి ఆర్‌డిఓ విద్యా చందన ఆధ్వర్యంలో విద్యార్థులకు యూనిఫామ్ లు కుట్టుటకు కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ కు రెండు రోజుల జిల్లా స్థాయి అవగాహనా సదస్సు సోమవారం ఏర్పాటు చేశారు. బల్క్ కటింగ్, స్టిచింగ్, క్లోత్ లో రకములు, క్లోత్ పన్నాలు, కొలతలు తీసుకునే విధానం, కాజా, గుండీ లు కుట్టే మెషిన్స్‌పై శిక్షణ ఇచ్చారు

## మిర్చిని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి



**గార్ల,నవభూమి,మార్చి 3:** మార్క్ ఫేడ్ ద్వారా మిర్చి క్వింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర నిచ్చి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా హరి నాయక్ డిమాండ్ చేశారు. గార్ల మండలం కోట్యానాయక్ తండా, ముత్తితండా ల్లోని మిర్చి కల్లాలను గిరిజన సంఘం బృందం సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు కల్పించకుండా మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. క్వింటా మిర్చి కి 25 వేల రూపాయలిచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు భూక్యా శ్రీను, ధారావత్ వెంకన్న, మంగీలాల్, వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మామిడి సీజన్‌లో ఇబ్బందులు లేకుండా చూస్తాం

**అబ్దుల్లాపూర్ మెట్, మార్చి 3 (నవభూమి ప్రతినిధి):**మామిడి సీజన్ లో వర్తకులు, చిరు వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. బాటసింగారం పండ్ల మార్కెట్ లో మామిడి దిగుమతుల నేపథ్యంలో సోమవారం మామిడి వ్యాపారస్తులు, సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ సిబ్బందితో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి వ్యాపారులు సీజన్ లో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మామిడి దిగుమతులు, ఎగుమతులు బాటసింగారం పండ్ల మార్కెట్ లో జరుగుతున్నాయని అన్నారు. ఈ సంవత్సరం ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తామని అన్నారు. కనీస వసతులు కలిపిస్తామని, రైతులకు విశ్రాంతి, వైద్య సేవలు, ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ వంటి విషయంలో జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సీఐ అంజిరెడ్డి, ట్రాఫిక్ సీఐ గట్టుమల్లు, ఫైర్ స్టేషన్ సీఐ యాదగిరి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు



# అగ్ని ప్రమాద బాధితులకు దొండపాటి చేయూత

- **నిత్యావసర సరుకుల అందజేత నేనున్నానంటూ భరోసా**





**జూలూరుపాడు, మార్చి 03 (నవభూమి ప్రతినిధి)-** మండలం లో ఎవరైన ఆపదలో వుంటే నేనున్నానంటూ భరోసా కల్పించేందుకు ముందు వరుసలోనే ఉంటారు. ఆయనే కాకర్ల గ్రామానికి చెందిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసు దొండపాటి. ఇటీవల సాయి రాం తండా లో శివరాత్రి పండుగ రోజు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో గుగులోతు వీరు ఇల్లు దగ్ధమై కూతురు వివాహం కోసం దాచుకున్న నగదు,బంగారం తో సహా సర్వసం కోల్పోయి నిరాశ్రులైయ్యారు.వృత్తి రీత్యా హైదరాబాద్ లో ఉంటున్న వాసు కు ఆయన యువ సేన ద్వారా సమాచారం అందుకున్నారు.ఆదివారం ప్రత్యేకంగా విచ్చేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి నిత్యావసర సరుకుల తో పాటు కొంత నగదు పంపిణీ చేసి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా దొండపాటి శ్రీనివాస రావు (వాసు) మాట్లడుతూ బాధిత కుటుంబానికి వ్యక్తి గతంగా అన్ని విధాల అండ దండ గా వుంటానని హామీ ఇచ్చారు.వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారం తో ప్రభుత్వ పరంగా రావాల్సిన అన్ని సౌకర్యాలు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా నిచ్చారు.

**బాధిత కుటుంబాలకు పరామర్శ....**

తన సహచర విద్యార్థి మండల కేంద్రంలో యస్ బి ఐ పే పాయింట్ నిర్వాహకులు,పాత్రికేయులు నల్లగట్ల దిలీప్ కుమార్ మాతృ మూర్తి సత్యదేవి ఇటీవల మరణించిన సంఘటన తెలుసుకొని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వాసు దొండపాటి ఆదివారం వారి గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. కాకర్ల గ్రామానికి చెందిన మిర్యాల వెంకన్న తల్లి గుణ సుందరి అనారోగ్య కారణంగా ఆదివారం మరణించిన సమాచారం అందుకొని వారి ఇంటికి వెళ్లి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయా కార్య క్రమాలలో వేల్పుల నరసింహారావు, నర్వినేని పుల్లారావు, బానోతు రాంజీ,మెంతుల కృష్ణ,మిరియాల కిరణ్ కుమార్,మాడుగుల నాగరాజు,కల్లోజు దినేష్,వంశీ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్

- **పాల్గొన్న ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**





**భద్రాచలం మార్చి 2 నవభూమి ప్రతినిధి:** దుమ్ముగూడెం మండలం రామచంద్రుని పేట గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ ప్రేరణ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థినిలే కాక ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఏ రంగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఇప్పటినుండే కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో విద్యా ఉద్యోగ సమాచారం కోసం ఈ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇది ఎంతగానో విద్యార్థులకు విద్యార్థులకు ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాలబాలికల్లో అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని, పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు తదుపరి కోర్సులపై వారికి పూర్తిగా అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థినిలు తప్పనిసరిగా పదవ తరగతి కాగానే ఒక గోల్ ఏర్పాటు చేసుకొని సామర్థ్యాలను పెంచుకోవాలని, ప్రతిరోజు పాఠశాలల్లో పెట్టిన చార్టులు గమనించి వాటిలోని సారాంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని అన్నారు. కెరీర్ గైడెన్స్ పై మీ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ శాఖల లో పనిచేసే నిష్ణాతులైన ఉద్యోగస్తులు వారు ఉద్యోగాలు ఎలా పొందారు వాటికి సంబంధించిన సాధక బాధల గురించి విపులంగా వివరించారని, ప్రతి ఒక్కరు శ్రద్ధగా విన్నారు, కాబట్టి భవిష్యత్తులో మీరు ఏమి కాదల్చుకున్నారు ఇప్పటినుంచే ప్రణాళికల రూపొందించుకొని ముందుకు పోవాలని అన్నారు. చాలామంది విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఏమి కాదల్చుకున్నారో చాలా విపులంగా చెప్పారని, చాలా సంతోషం మీ తల్లిదండ్రులు మీ మీద ఎంతో నమ్మకముతో మీ భవిష్యత్తు బాగుపడాలని కాయకష్టం చేసుకుంటూ మిమ్మల్ని చదివిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి కోరిక నెరవేర్చాలని అన్నారు. నేను చదువుకునే రోజుల్లో నా యొక్క గోలు పైలెట్ కావాలని అనుకునేవాడినని, కానీ ఎనిమిదో తరగతి వరకు చదివే రోజులలో ఐఏఎస్ ఆఫీసర్ మా పాఠశాలకు రావడం వలన ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఐఏఎస్ కావాలని అనుకున్నానని, కానీ అనుకోని సమయంలో విద్యుత్ శాఖలో ఏఈగా విధులు నిర్వహించానని, నా యొక్క స్నేహితుని సలహా వలన ఆయన ఇచ్చిన స్ఫూర్తితో నేను ఐఏఎస్ ప్రిలిమినరీ పరీక్షలు రాసి ఐఏఎస్ గా సెలెక్ట్ అయ్యానని, కావున విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి అనుకున్నది సాధించే వరకు పట్టుదలగా చదివి మంచి ఉద్యోగాలు సాధించుకొని జీవితంలో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏవో మరియు స్పెషల్ ఆఫీసర్ సున్నం రాంబాబు, ఏ సి ఎం ఓ రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, ఎంఈఓ సమ్మయ్య, తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రామకృష్ణ, హెచ్ఎంలు నరసింహారావు, బట్టు రాములు, సోమశేఖర్, నరేందర్, సర్వేశ్వర దొర మరియు వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసు మిస్టరీని చేధించిన మణుగూరు పోలీసులు





**మణుగూరు మార్చి 3 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మండలం లో దుర్గా కంపెనీ లో పనిచేసే యువకుడి హత్య కేసు మిస్టరీ ను పోలీసులు చేదించి నిందితుడిని అరెస్టు చేశారు. మణుగూరు డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రవీందర్ రెడ్డి నిందితుడి వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 27 గురువారం రాత్రి మణుగూరు దుర్గా ఓసి కంపెనీ లో మెకానిక్ హెల్పర్ గా పనిచేయుచున్న మధ్యప్రదేశ్ కు చెందిన ముని ప్రసాద్ విశ్వకర్మ క్యాంపు సమీపంలో హత్యకు గురి అయిన విషయం తెలిసిందే. ఈ సంఘటనపై 28న దుర్గా కంపెనీ మేనేజర్ ముత్తు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన మణుగూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా క్లూస్ టీం మరియు డాగ్ స్క్వాడ్ లతో క్యాంపు చుట్టుపక్కల అనుమానితుల ఆధారాల కోసం వెతకడం జరిగింది. ఎస్సై ప్రసాద్, ఎస్సై రంజిత్, ట్రైని ఎస్సై మనీషా లతో మూడు బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల బెల్ట్ షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల లో మృతుడు తిరిగిన చోట్ల సీసీ కెమెరాలలో అనుమానితుల గురించి వెతకడం జరిగింది. ఈ క్రమంలో మార్చి 2న ఈ కేసులో అనుమానితులుగా ఉన్న గుజరాత్ రాష్ట్రానికి చెందిన పరమ్ వినోద్ సింగ్(19) మహదివ్య గ్రామం, గోగాంబ మండలం, గుజరాత్ (పంచ మహా జిల్లా) గుజరాత్ (రాష్ట్రం) తగిన ఆధారాలతో విచారించగా అతడు నేరాన్ని ఒప్పుకున్నాడని వెల్లడించారు. వివరాల్లోకి వెళితే తేది 27రాత్రి 7 గంటలకు నేరస్థుడు మరియు మృతుడు తమ డ్యూటీ ముగించుకొని మణుగూరు పూల మార్కెట్ ఏరియాలో బెల్ట్ షాపులో మద్యం మరియు ఫ్రైడ్ రైస్ తీసుకొని క్యాంపు దగ్గరలో గల కాలువలో మద్యం సేవిస్తుండగా ఇద్దరి మధ్యలో వాగ్వాదం జరిగి కోపోద్రిక్తుడైన వినోద్ సింహ మద్యం మత్తులో ముని ప్రసాద్ తలపై బలంగా మోదడం వలన ముని ప్రసాద్ అక్కడికక్కడే చనిపోయాడని వెల్లడించారు ఇట్టి కేసును చేదించిన ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తో పాటు అతనికి సహకరించిన ఎస్సైలు ప్రసాద్, రంజిత్ మరియు ట్రైనీ ఎస్ఐ మనీషా సిబ్బంది వీర, షమీం, రామారావు లను డీఎస్పీ అభినందించారు

## మైలారం క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చ్3 (నవభూమి ):** రాయపర్తి మండలం మైలారం గ్రామం లో గత 20 రోజుల నుండి టోర్నమెంట్ విజయవంతంగా పూర్తి చేసులోని ఈ రోజు ఫైనల్ మ్యాచ్ జరిగి గెలిచినా టీమ్ లకు బహుమతిలు ప్రదానం ..

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం వినతి

- తహసీల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు
- మండల జర్నలిస్టు ల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పణ





**జూలూరుపాడు, మార్చి 03 (నవభూమి ప్రతినిధి)** స్థానిక మండల వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ సంఘం అధ్యక్షులు ఉరిమెళ్ల పూర్ణ చందర్ రావు ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ స్వాతి బిందు కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.స్పందించిన తహసిల్దార్ ప్రభుత్వానికి నివేదిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ

గత అనేక సంవత్సరాలుగా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కారం చూపుటలో ప్రధాన పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజా స్పందనను తెలుపుతూ ఇరువర్గాలకు తలలో నాలుకలా జర్నలిస్టులు పనిచేస్తున్నారని ఇంత చేసినా పాత్రికేయుల సమస్యల పట్ల ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జర్నలిస్టు ల సంక్షేమానికి కట్టుబడి వున్నామని ఆర్భాటపు ప్రకటనలు తప్ప ఆచరణ శూన్యం అన్నారు.ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కాలయాపన తప్ప ఆచరణ శూన్యమని అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టు లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. చిరకాలంగా అమలుకు నోచుకోని ఇండ్లు,ఇండ్ల స్థలాలతో పాటు అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు,హెల్త్ కార్డులు,అక్రిడేషన్ కార్డులు, విద్యా సంస్థల లో రాయితీ లు మంజూరు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు. ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ప్రత్యేకంగా పేర్కొన్నారు.మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి ని కలసి సంక్షేమ అభివృద్ధి పథకాలలో పాత్రికేయులకు ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞాపన పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఉరిమెళ్ళ పూర్ణచంద్రరావు,ఉపాధ్యక్షులు మోదుగు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి బండ్ల వెంకట్, సహాయ కార్యదర్శి షేక్ సిద్ధిఖీ,కోశాధికారి సవడం వెంకటేశ్వర్లు, సభ్యులు ఆరేబోయిన కృష్ణ ప్రసాద్,భూక్యా రత్నకుమార్,మోదుగు ఆదాం లు పాల్గొన్నారు.

### ఇటుక బట్టీల యాజమానులపై

# వెంటనే చర్యలు తీసుకోవాలి

- వలస మైనర్‌లతో ఇటుకల తయారీ చేయిస్తున్న యాజమాన్యం
- సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్



**ములకలపల్లి మార్చి 3 నవభూమి:** ములకలపల్లి మండలం లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడిపిస్తున్న యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి తాసిల్దార్ పుల్లారావు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.మండల పరిధిలోని రాజుపేట కాలనీ శివారు వాగు సమీపంలో విచ్చలవిడిగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడిపిస్తున్నారు అని ఇటుకలు తయారీ కాల్చే పొగ దుమ్ము ధూళి కారణం కాలుష్యం ఏర్పడి ప్రజల కు రహదారిపై వచ్చే వాహనాదారుల కు అనారోగ్యబరిన పడుతున్నారని అన్నారు. సాతీస్ గౌడ్,మహారాష్ట్ర రాష్ట్రనుండి వివిధ ప్రాంతాల నుంచి మైనర్ వలస కార్మికులతో పనులు చేపించుకుంటూ వారి శ్రమను దోచుకుంటున్నా యజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అడవిలో కలప ను ఇటుక బట్టీల కాలడానికి ఉపయోగించుకుంటున్నారు అని ఈ తథంగంపై ఫారెస్ట్ అధికారులు తెలిచి తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.వరస కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా ఇటుక బట్టీల యాజమాన్యం వలస కార్మికులతో వెట్టి షాకిరి చేపించుకుంటున్నారు అని వలస కార్మికులకు సరైన కూలీ ఇవ్వకుండా కార్మికుల రెక్కల కష్టాన్ని దోచుకుంటున్నారని అన్నారు. అక్రమంగా ఇటుక బట్టీలు నడిపిస్తున్న యజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కలపను స్వాధీనం చేసుకోవాలని అన్నారు. మాకు ఎవరి అనుమతులు అవసరం లేనట్టుగా వివరిస్తూ ఇష్టానుసారంగా నాణ్యతలేని ఇటుకలు తయారు చేస్తూ ప్రజల నుంచి అధిక పైకం వసూలు చేస్తున్న ఇటుక బట్టిల యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాణ్యతలేని ఇటుకలు తయారు చేసి ప్రజలను మోసం చేస్తున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించి కార్మికులకు రోజు కూలి 1000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్వర్లు, కీసరి వీరభద్రం,మడకం రమేష్,కొండ్రు రాజులు మరియు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి: సీపీఎం నేత బాల్‌రెడ్డి

**వీపనగండ్ల, మార్చి 4 నవభూమి–** వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను సిపిఎం మండల కార్యదర్శి డి. బాల్ రెడ్డి తమ కార్యకర్తలతో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గ్రామాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి సర్వే చేయాలని పిలుపు ఇవ్వడంతో పాఠశాలల సందర్శించామని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నిష్పత్తి ప్రకారం ఆరుగురు ఉపాధ్యాయులు ఉండాలని, కానీ ముగ్గురు ఉపాధ్యాయులతోనే విద్యను బోధించడం సరికాదని అన్నారు. విద్యా సంవత్సరం ముగింపు దశకు వస్తున్న సమయంలో విద్యా వాలంటీర్లను నియమించి విద్యార్థులకు పాఠ్యాంశాలను పూర్తి చేసే విధంగా ప్రయత్నం చేయాలని అన్నారు. అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనం లేక, సరైన వసతులు లేక విద్యార్థులు చాలా అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలకు వెంటనే ప్రభుత్వం సరియైన వసతులతో కూడిన సొంత భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**పాపన్నపేట నవభూమి:** ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని మల్లంపేట గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...గ్రామానికి చెందిన గంగన్నోల్ల రత్నయ్య (55) కూలీ పనులు చేసుకుంటున్నాడు. ఆదివారం రాత్రి ఇంట్లో భోజనం చేసి అదే గ్రామంలో తన కూతురి ఇంటి వద్ద ఎవరు లేకపోవడంతో కూతురు ఇంట్లో నిద్రించేందుకు వెళ్లాడు.సోమవారం ఉదయం ఇంటి తలుపులు తెరిచి ఉండడంతో స్థానికులు చూడగా రత్నయ్య ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.తన తండ్రి మృతిపై అనుమానం ఉందని కూతురు ఉషాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## మెరిట్ విద్యార్థులకు రోజ్ ఫౌండేషన్ చెక్కులు అందజేత



**రామగిరి–నవభూమి:** మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల లోని సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సు సిఎస్ఎంలో చదువుతున్న ముగ్గురు మెరిట్ విద్యార్థులకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ రోజ్ ఫౌండేషన్ చెక్కులను అందించారు. స్వచ్ఛంద సేవా సంస్థ, పిల్లల, వృద్ధుల అనాధాశ్రమం నిర్వహణతో పాటు కరోనా కాలంలో తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు హైదరాబాద్కు చెందిన రోజ్ ఫౌండేషన్ మెరిట్ స్కాలర్ షిప్ ను అందిస్తుంది. ఇందులో భాగంగా మంథని జేఎన్టీయూ లో సిఎస్ఎం చదువుతున్న థర్డ్ ఇయర్ విద్యార్థులైన సంజన, వి సాత్విక, ఎ శివకుమార్ కు పదేసి వేల రూపాయల చెక్కులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించారు. ఇట్టి స్కాలర్ షిప్ ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో సిఎస్ఇ ఫ్యాకల్టీ కె శ్రీనివాస్ రావ్, పరిపాలనాధికారి సుమన్, ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, పాల్గొన్నారు

## నూతన వధువులను ఆశీర్వదించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



**వీపనగండ్ల, మార్చి 4 నవభూమి–** వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి సోదరుడు కుమారుడు యశ్వంత్ రెడ్డి, దీపిక దంపతులకు రిసెప్షన్ కు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హాజరై వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బాబు రెడ్డి, తిరుపతయ్య, నాగరాజు, పెంట్లవెల్లి మాజీ ఎంపీపీ రాజేష్, కొండూరు విజయ రామారావు, పెంట్లవెల్లి, సురేందర్ గౌడ్, పెద్ద మారు శ్రీధర్ రెడ్డి, గ్రామ పెద్దలు గ్రామ నాయకులు

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలి

- డెలివరీల సంఖ్య పెంచాలి
- వైద్యులు సమయపాలన పాటించాలి
- మందులు లేవంటే ఫార్మసిస్ట్‌లదే భాధ్యత
- జిల్లాస్థాయి ఆసుపత్రుల ప్రగతిపై సమీక్షలో కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం మార్చి 3 నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన జిల్లాలోని ఆసుపత్రుల ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రిల లో ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్, స్కానింగ్, రక్త పరీక్షలు, సర్జరీలు డయాలసిస్, కాన్పులపై ఆస్పత్రులు వారీగా ప్రగతిని ఆసుపత్రుల సూపరింటెండెంట్ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో పారిశుధ్యం కోసం అధునాతన యంత్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అన్ని ఆసుపత్రులలో ఈ ఎన్ టీ వైద్యం కోసం కావలసిన యంత్ర పరికరాలకు సంబంధించి నివేదికలు అందించాలన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వర్షాకాలంలో ఆసుపత్రుల్లో ఎక్కడైనా లీకేజీ, త్రాగునీటి సమస్య వంటి వాటిని గుర్తించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆస్పత్రిలో అవసరమైన వైద్యులు, సిబ్బందిని నియామకానికి తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రిలో అభివృద్ధి కొరకు సింగరేణి, ఐ టి సి, కేటీపీఎస్ యు నవభారత్ వంటి పరిశ్రమలు ముందుకొస్తున్నాయని, దానికి తగిన విధంగా సరైన ప్రణాళికలు రూపొందించాలని సూపర్డెంట్ లను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు మరియు సిబ్బంది సమయపాలన పాటించి, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.సిబ్బంది హాజరు పై ఆకస్మిక తనిఖీలు చేపడతామన్నారు . నర్సింగ్ సూపరింటెండెంట్ లు ప్రజల అవసరాలకు తగ్గట్టుగా సిబ్బందికి డ్యూటీలు వేయాలన్నారు. ఆసుపత్రులలో సరిపడా మందులు లేవంటే ఆసుపత్రి ఫార్మసిస్టులు దే బాధ్యత అని అన్నారు. అవసరమైన మందులకు ఎప్పటికప్పుడు ఇండెంట్లు పంపించాలని సూచించారు.ఇండెంట్లు పెట్టిన మందులు రాకపోతే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెంచి డెలివరీ ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా చర్యలు చేపట్టాలి.ప్రభుత్వ ఆసుపత్రి కివచ్చే పేద రోగుల కు అందించే వైద్య సేవలలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా అన్ని విభాగలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు, జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల సూపరిం టెండెంట్‌లు, సిబ్బంది పాల్గొన్నారు

## వినికిడి సమస్యలపై అవగాహన పెంచుకోవాలి

- మంత్రి కొండా సురేఖ
- ప్రపంచ వినికిడి దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి



**హైదరాబాద్, 03 మార్చి ( నవభూమి ) :** నేటి ఆధునిక యుగంలో పెరుగుతున్న శబ్ద కాలుష్యం వల్ల వినికిడి సమస్య లు పెరుగుతున్నాయని, ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య పెరుగుతుందని పర్యావరణ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం నగరంలోని మా ఇ ఎన్ టీ ఆసుపత్రి లో ప్రపంచ వినికిడి దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లి తండ్రులు చిన్నారుల పట్ల అప్రమత్తం గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు, చిన్నతనంలోనే అప్రమత్తంగా ఉంటే భవిష్యత్తులో వినికిడి సమస్యలను అధిగమించవచ్చని సూచించారు. ప్రభుత్వం పేదలకు సహాయం చేసే సంస్థలకు అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మా ఈ ఎన్ టీ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె ఆర్ మేఘనాథ్ మాట్లాడుతూ వినికిడి లోపం, వినికిడి సమస్యలపై ప్రజల్లో అవగహన కల్పించడానికి మా ఈ ఎన్ టీ ఆసుపత్రి ప్రతి యేటా ప్రపంచ వినికిడి దినోత్సవన్నీ ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. మా ఇ ఎన్ టీ లో ఇప్పటివరకు 700 కాక్లియర్ ఇ%శీ%ప్లాంట్ చికిత్సలు విజయవంతంగా చేశామని అన్నారు. వినికిడి లోపాన్ని అరికట్టేందుకే ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. ముందుగా గుర్తిస్తే వినికిడి లోపాన్ని సమూలంగా అరికట్టవచ్చు అని అన్నారు మా ఇ ఎన్ టీ లో రెండు సంవత్సరాలు నిండిన పిల్లలందరికీ ఉచితంగా వినికిడి పరీక్షలు చేస్తున్నామని ఆయన వివరించారు. మా ఇ ఎన్ టి హాస్పిటల్ చైర్మన్ సునీత జీ కుమార్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని నాలుగు వేల శిశువులకు ఉచిత వినికిడి పరీక్షలు నిర్వహించామని తెలిపారు. పిల్లల్లో ముందుగానే వినికిడి సమస్యను గుర్తించడం ఉత్తమం అని అన్నారు కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలలో ఎటువంటి వైఫల్యాలు లేని ఆసుపత్రి మా ఇ ఎన్ టి హాస్పిటల్ అని అన్నారు ఇ కార్యక్రమంలో డాక్టర్ సుజిత రెడ్డి,డాక్టర్ ముర్తుజా డాక్టర్ లక్షిత్, ప్రముఖ ఆడియాలజిస్ట్ వికాస్ నేతృత్వంలోని రీహాబిలిటేషన్ బృందం పాల్గొన్నారు.

